

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పెద్దవూర జడ్పీటీసీ కృష్ణారెడ్డి, సంపత్‌కుమార్

# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

నందికొండ, అక్టోబర్ 16 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారని పెద్దవూర జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి అన్నారు. చలకుర్తి గ్రామానికి చెందిన 20 కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం నందికొండలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ అధిక నిధులు అందించారన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే నోముల భగత్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో తుమ్మలపల్లి రమణారెడ్డి, తుమ్మలపల్లి రవీందర్‌రెడ్డి, జానపాటు మల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, పాశం తిరుమలరెడ్డి, పెద్ద సైదయ్య, చిన్న సైదయ్య, గంగుల బ్రహ్మం, కృష్ణారెడ్డి, మల్లయ్య, శంకర్, సంతోష్‌రెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సంపత్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షుడు రవినాయక్, నాయకులు వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, కర్నాటి మునిరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిలాపై గులాబీ జెండా ఎగురడం ఖాయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్
- బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి
- ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్



వివిధ పార్టీల కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

దేవరకొండ, అక్టోబర్ 16 : దేవరకొండ ఖిలాపై మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్స్‌లో డిండి మండలం జాల్‌తండాకు చెందిన లక్ష్మీపతి రాథోడ్‌తోపాటు వివిధ గ్రామాలకు చెందిన 500 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను, గ్రామాలను పంచాయతీలుగా చేసి వేలాది మంది గురిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచారన్నారు. సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని పేర్కొన్నారు. రైతులకోసం రైబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్, వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు వంటి పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. 60 ఏండ్లు పాలించినా కరెంటు, తాగు, సాగునీరివ్వని, ప్రజలకు ప్రయోజనం కల్పించని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటెయ్యాలో ప్రజలు ఆ పార్టీ నాయకులను ప్రశ్నించాలన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్ కావాలా.. 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్ కావాలా అనే విషయాన్ని రైతులు ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మెజారిటీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మిగిలిన ప్రాజెక్టులు రాబోయే కాలంలో పూర్తి చేసి తీరుతారన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా, రూ.400లకే గ్యాస్ సిలిండర్, రైతు బంధు రూ.16వేలు, ఆసరా పింఛన్ రూ.5వేలు చేస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు తెలిపారు. ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగించేందుకు బీఆర్ఎస్‌కు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కేతావత్ బిల్యానాయక్, ఎంపీపీ సునీతాజనార్దన్‌రావు, జడ్పీటీసీ కేతావత్ బాలూనాయక్, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాస్‌రావు, నాగార్జున్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, టీవీఎన్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య, దొంతేటి మల్లారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంత్‌రావు, రవీందర్, అర్జున్‌సింగ్, రాజు, మోహనకృష్ణ, బిచ్యానాయక్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మిగా దుర్గామాత

- జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు
- మహిళల కుంకుమార్చన పూజలు

రామగిరి : దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు జిల్లా వ్యాప్తంగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నల్లగొండలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారిని ధాన్యలక్ష్మిగా అలంకరించి పూజలు చేశారు. పలు మండల పాల వద్ద భక్తులు, భవానీ దీక్షా స్వాముల సందడి కనిపించింది.

## అన్నపూర్ణాదేవిగా దుర్గామాత

దేవరకొండ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. పట్టణంలోని వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులు అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.



కొండమల్లేపల్లి : కన్యకాపరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చన పూజలు

అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు వాసా వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుద్దేటి జంగయ్య, కొత్త సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పానుగంటి మల్లయ్య, ఆర్యవైశ్య సంఘం మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు, సముద్రాల నరహరి, చంద్రయ్య, గొవిందు కొండయ్య, ఇల్లందు శ్రావణ్‌కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



హాలియాలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 : పట్టణంలోని సాగర్ రోడ్డులో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుంకుమార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు పూరె జనార్ధన్, నరేశ్ పాల్గొన్నారు.

## హాలియాలో దీపోత్సవం

హాలియా : పట్టణంలోని పలు చోట్ల ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గదేవిని గాయత్రీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాలియా సాయి ప్రతాప్‌నగర్‌లో దీపోత్సవం, మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.

# ఆకట్టుకుంటున్న తడకమళ్ల సర్కిల్

- మిర్యాలగూడ పట్టణంలో రోడ్డు వెడల్పుతో తీరిన ట్రాఫిక్ కష్టాలు



ఆకర్షణీయంగా మారిన తడకమళ్ల సర్కిల్

మిర్యాలగూడటౌన్, అక్టోబర్16: పట్టణంలోని రాజీవ్‌చౌక్ నుంచి తడకమళ్ల సర్కిల్ వరకు రోడ్డును వెడల్పు చేయడంతో పాటు సర్కిల్‌ను అందంగా తీర్చి దిద్దారు. దాంతో ఈ ప్రాంతం చూపరులను ఆకట్టుకుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.8 కోట్లతో రౌండ్ నుంచి 850 మీటర్ల వరకు రోడ్డును ఆరు లేన్లుగా విస్తరించారు. మధ్యలో డివైడర్‌తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. డివైడర్ మధ్యలో మొక్కలను సైతం పెంచుతున్నారు. తడకమళ్ల సర్కిల్ వద్ద ఆకట్టుకునేలా ఫౌంటేన్, వివిధ కళాకృతులను ఏర్పాటు చేశారు. దాంతో పట్టణంలో ఇరుకు రోడ్లతో ఇప్పటి వరకు ప్రయాణికులు పడ్డ కష్టాలు తీరాయి.



రాజీవ్‌చౌక్ నుంచి తడకమళ్ల సర్కిల్ వరకు నిర్మించిన ఆరు లేన్ల రోడ్డు

## బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

- సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జటావత్ జయరాంనాయక్

తిరులమలగిరి(సాగర్), అక్టోబర్ 16: తాను కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు కొందరు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని, అవన్నీ అత్యాలని, తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జటావత్ జయరాంనాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు వ్యక్తిగతంగా తనను టార్గెట్ చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. దానిని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే నోముల భగత్ మండల, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, తాను ఆయనతోనే కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. తనపై అసత్య ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

తుంగతుర్తి, అక్టోబర్ 16 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గురుకుల ఓఎస్‌డీ ప్రశాంతి అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో గురుకుల పాఠశాల, కళాశాలలో 9వ జోనల్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 800ల మందికి పైగా విద్యార్థులు పాల్గొని క్రీడల్లో రాణించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఓ పుండరీక చారి, ప్రిన్సిపాల్ శ్యామలత, శమంతకమణి, సునీత, మంజుల, రాధాకృష్ణ, కవిత, రాణి, స్పోర్ట్స్ ఇన్‌చార్జి శ్రీదేవి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఓఎస్‌డీ ప్రశాంతి